జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 26 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 7

## సహకార రంగంలో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు దక్కిన అరుదైన గౌరవం

9సంవత్సరాలలో 8సార్లు ఉత్తమ బ్యాంక్ గా ఎంపిక

కొండూరిని,పింగళి రమేష్ ని,సీఈవో కి అభినందన వెల్లువ

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



2లో...



# బీజేపీకి 'బి' టీమ్ బీఆర్ఎస్..

2లో..

- నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించింది

- రైతు ను రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

## 2025అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన ఐ.సి.ఏ గ్లోబల్ సహకార సమ్మేళనం...

వివరాలు వెల్లడించిన రెండు రాష్ట్రాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్..






2లో...

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలి

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్



2లో...

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలి

*సుల్తానాబాద్ , నవంబర్ 25(ప్రజా జ్యోతి )*

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్. తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడి వారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, రాబోయే ఎన్నికల సంబందించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ వివరాలు ఎస్ఐ నీ అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. గ్రామాలలో, ప్రధాన కూడాళ్ళ వద్ద విజబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది అదేవిదంగా ప్రజలతో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. గంజాయి,మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ అశోక్ రెడ్డి ఉన్నారు.

## 2025అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన ఐ.సి.ఏ గ్లోబల్ సహకార సమ్మేళనం

*చిగురుమామిడి , నవంబర్ 25(ప్రజాజ్యోతి )*

దేశ రాజధాని న్యూఢిల్లీలో భారత మండపంలో ఘనంగా జరిగిన గ్లోబల్ సహకార సమ్మేళనంను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించినట్లు రెండు తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ఎల్ఎన్ టి శ్రీనివాస్ తెలిపారు.సోమవారం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి దేశంలో సహకార రంగ విస్తరణకి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు,అనేక సంస్కరణల ద్వారా సహకార వ్యవస్థ ఆర్థిక బలోపేతం కానున్నదని చెప్పారు.సహకారం ద్వారా సమృద్ధి అనే నినాదంలో భాగముగా డిజిటల్ బ్యాంకింగ్, డిపాజిట్ ఇన్సూరెన్స్ వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు,కంప్యూటరీకరణ ద్వారా సహకార వ్యవస్థలో పారదర్శకత వస్తుందని,2లక్షల గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘముల ఏర్పాటు కి కృషి చేస్తున్నామని అన్నారు.వ్యవస్థ నిర్వహణలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసే విధంగా నిర్ణయాలు ఉంటాయాని అన్నారు.సహకార వ్యవస్థ భారత దేశంలో అన్ని రంగాలకు విస్తరించి ఉన్నదని,అదే విధంగా స్టార్టప్స్ ఏర్పాటు ద్వారా విన్నుతమైన వ్యాపార విధానములకు అవకాశలు మెరుగుపడతాయనన్నారు.దీనికి సంభందించిన చర్చలు జరగాలని ప్రధాన మంత్రి అభిప్రాయం వ్యక్తం చేసినట్టు చెప్పారు.ఈ సందర్భంగా భారత ప్రధాన మంత్రి 2025 అంతర్జాతీయ సహకార సంవత్సరం ప్రకటన, భారత ప్రభుత్వం తరపున స్టాంప్ ని విడుదల చేసారన్నారు.ఈ సమ్మేళనంలో కేంద్ర హోమ్,సహకార మంత్రి అమిత్ షా, భూటాన్ ప్రధాన మంత్రి, ఫిజి డిప్యూటీ ప్రధాన మంత్రి,100దేశాల ప్రతినిధులు పాల్గొనట్లు రెండు తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ వివరించారు.

## సహకార రంగంలో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు దక్కిన అరుదైన గౌరవం

*జమ్మికుంట, నవంబర్25,ప్రజాజ్యోతి:*

దేశవ్యాప్తంగా సహకార బ్యాంకులు కష్టమర్లకు అందించే సేవలను గుర్తించి గడిచిన 9 సంవత్సరాల లో 8సార్లు ఉత్తమ బ్యాంకుగా కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎంపిక కావడం పట్ల సహకార బ్యాంకు పాలకవర్గ సభ్యులను చండీఘర్ రాజ్ భవన్ లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు.. ఈ సందర్భంగా చండీఘర్ రాజ్ భవన్ లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు సహకార పాలక మండలి సభ్యులందరికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు..అనంతరం గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణకు ఈ గౌరవాన్ని తీసుకువచ్చిన బ్యాంకు అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు, వైస్ చైర్మన్ పింగిలి రమేష్,సీఈఓ సత్యనారాయణ రావు, పాలకవర్గ సభ్యులందరినీ అభినందించి, ప్రతి సభ్యుడిని వ్యక్తిగతంగా శాలువాతో సత్కరించి మెమెంటోలను అందించారు..ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఉచ్చిడి మోహన్ రెడ్డి, ముప్పాల రాంచందర్ రావు, సింగిరెడ్డి స్వామి రెడ్డి, నరేష్ రెడ్డి, రవీందర్ గౌడ్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, రమేష్ రెడ్డి,కమలాకర్,తిరుపతి రెడ్డి,కోటి,సాగర్,గోపాలరావు,సీఏ రమేష్,ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ హనుమంతరావు పాల్గొన్నారు...

## రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మీడియా సమావేశం

*రాయికల్,నవంబర్–25 (ప్రజాజ్యోతి)*



రాయికల్ పట్టణం లో ఈ రోజు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మీడియా మిత్రులతో మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంతో మనం పోల్చి చూస్తే ఈసారి వరి ధాన్యం అత్యధిక దిగుబడి రావడం శుభ పరిణామంకాలేశ్వరం మేడిగడ్డ ఎత్తిపోతలు నిలిచిపోయినప్పటికీ దాని ప్రభావం లేకుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ గాని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ప్రదానంగా ఈసారి ఓవర్ ఫ్లో అయింది శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ మేడిగడ్డ ఎత్తిపోతల ప్రభావం లేకున్నా వరద కాలువ ద్వారా మిడ్ మానేరు ఎల్లండి తో పాటు మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ కూడా ప్రాజెక్ట్ రిజర్వాయర్ నింపుకునే అవకాశం ఏర్పడింది పంట దిగుబడికి అనుగుణంగా రైతాంగానికి మద్దతు ధర కల్పనకు సంబంధించి ఏ విధం అయినటువంటి సమస్య ఉత్పన్నం కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ గలగడం కానీ ధాన్యం సేకరణ కానీ జరిగాయినేను కూడా అనుభవంతో చెప్తున్నా రైతు కొంత ఆరంభంలో పచ్చి వడ్లు మిల్లులకు అమ్మారు కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కావడంతో ఏ విధం అయిన సమస్య లేకుండా రాష్ట్రంలో 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయడం జరిగింది22 లక్షలలో దాదాపు 6 లక్షల పై చిలుకు సన్నరకాలు ప్రత్యేకంగా సన్నరకాలు అని ఎందుకు చెప్తున్నా అంటే క్వింటాలుకి 500 రూపాయలు బోనస్ లభిస్తుంది రైతులకు జగిత్యాల జిల్లాలో కూడా గత సంవత్సరం తేదీ 24 నవంబర్ 2024 సంవత్సరంలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగింది ఈ సంవత్సరం 24 నవంబర్ 2025 నాటికి 1 కోటి 44 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగింది గతానికి ఇప్పటికి పోలీసుకుంటే దాదాపు రెట్టింపు ధాన్యం సేకరణ జరిగింది రైతు చెల్లింపులు కూడా వెనువెంట డబ్బులు చెల్లింపులు రెండు రోజులలో జరుగుతున్నాయి సన్నరకాలకు సంబంధించి రైతులలో అవర్నెస్ రావాలి మన దగ్గర దాదాపు 10వేల క్వింటాళ్ల సేకరణ జరిగింది రైతులు జైశ్రీరామ్ డిమాండ్ ది కనుక డైరెక్ట్ గా విక్రయిస్తున్నారు R N R మరియు B P T ఓపెన్ మార్కెట్ లో ఆశించిన రేట్ వచ్చే అవకాశం లేదు నేను రైతాంగానికి ప్రత్యేకంగా సూచించేది R N R మరియు B P T ఐకెపి కొనుగోలు కేంద్రాలు PACCS ప్రభుత్వ ధాన్యం కొనుగోలు సెంటర్ లలో మాత్రమే విక్రయించుకోవాలి ప్రభుత్వ కొనుగోలు సెంటర్ లలో మాత్రమే 500 రూపాయల బోనస్ వస్తుంది ప్రయివేట్ కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తే 500 రూపాయల బోనస్ వర్తించదు రైతాంగం అమాయకత్వంతో ప్రైవేట్ కొనుగోలు కేంద్రాలలో రేట్ ఎక్కువ వస్తుందని విక్రయిస్తే రేట్ రావడం లేదు బోనస్ పొందలేక పోతున్నారు రైతులకు నా సూచన దొడ్డు రకం అయిన సన్న రకం అయిన ధాన్యం సేకరణ కేంద్రాలలో మాత్రమే మన ధాన్యాన్ని విక్రయించుకున్నట్లయితే దొడ్డు రకానికి పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తుంది క్వింటాల్కు 500 రూపాయల బోనస్ లభిస్తుంది ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో తూకం కూడా వెనువెంటనే జరుగుతుంది ఉదాహరణ కు ఎకరానికి 20 క్వింటల్లు అనుకుంటే క్వింటాల్కి 500 చొప్పున ఎకరానికి పదివేల రూపాయలు వస్తుంది రాజకీయంగా ఎవరి ఆలోచన వారు చెప్తూ ఉంటారు కానీ భారతదేశంలో మద్దతు ధరకు మించి అదనంగా ఒక్క రూపాయి బోనస్ ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందా కేవలం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న రకాలకు క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ నగదు రూపాయన అందింప చేస్తుంది దాన్ని మనం గమనించి రైతాంగం వినియోగించుకోవాలి ప్రతి రైతు దానిని హక్కుగా భావించాలి ఏ ప్రభుత్వమైనా ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంది ఏ కార్యక్రమమైనా నిధులతో ముడిపడి ఉంటుంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దశాబ్ద కాలంలో గత ప్రభుత్వం టిఆర్ఎస్ అప్పుల ఉబిలోకి నెట్టబడడంతో ని ఏ నెలకి ఆ నెల వనరులు సమీకరించుకుంటూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే పరిస్థితి ఉంది వాస్తవంగా రుణమాఫీకి సంబంధించి కూడా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం సంకల్పించిందో వాస్తవంగా కొంత మిగిలి ఉన్నది కానీ మిగిలి ఉన్న రైతాంగానికి కూడా రెండు లక్షల రూపాయల వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడం ప్రభుత్వం యొక్క బాధ్యత దానికి ప్రభుత్వం కూడా కట్టుబడి ఉంది మిగిలిన రైతాంగానికి సంబంధించి దేశంలో ఉన్న రాష్ట్రాలలో ఏ రాష్ట్రం కూడా రుణమాఫీ అమలు చేయబడుతున్న రాష్ట్రం ఎక్కడ లేదు 2023 ఎన్నికల మేనిఫెస్టోలో టిఆర్ఎస్ పార్టీ రుణమాఫీ అంశాన్ని తొలగించారు అమలు చేస్తానని పేర్కొనలేదు బిజెపి పాలిత రాష్ట్రాలలో కూడా ఎక్కడ రుణమాఫీ చేస్తున్న ఉదాంతం లేదు దేశంలో రైతాంగానికి మేలు వనగూర్చే విధంగా రైతు పక్షపాతిగా వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరతో పాటు వరి ధాన్యం సన్న రకాలకు 500 రూపాయలు బోనస్ మద్దతు ధరతో పాటుగా రైతాంగాన్ని రుణ విముక్తులను చేసే విధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మనం గమనిస్తున్నాం.

## బిజెపికి "బి"టీం బిఆర్ఎస్

*హుజురాబాద్, నవంబర్ 25, ప్రజా జ్యోతి :*

టిఆర్ఎస్ పార్టీ బిజెపికి బీ టీం ల పనిచేస్తుందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు ఒకటేనని, ఢిల్లీలో కుస్తీ గల్లీలో దోస్తీ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. మహారాష్ట్రలో ఒక్క శాసనసభకు పోటీ చేయని టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గతంలో మహారాష్ట్రకు వెళ్లి టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చి దేశమంతా పోటీ చేస్తామని ప్రగల్బాలు పలికిన టిఆర్ఎస్ నాయకులు ప్రస్తుతం తమపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. టిఆర్ఎస్ నాయకుల విమర్శలు బిజెపి గెలిచినందుకు, కాంగ్రెస్ ఓడినందుకు సంబరపడుతున్నారో అర్థం కావడంలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. దేశంలో రైతుల గురించి ఆలోచించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాళేశ్వరం చుక్క నీరు వాడకుండా ఈ సీజన్ పంటలు పండాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రకృతి కూడా సహకరిస్తుంది సహకరించడం వల్లే గత ఏడాది కంటే ఈ ఏడాది దిగుమతి అధికంగా వచ్చిందని, అకాల వర్షాలు కురిసిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు రైస్ మిల్లర్లతో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూసిన భయపడకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దాన్యం కొనుగోలు చేస్తున్నామని ఆయన తెలిపారు. 20వేల కోట్ల రూపాయలు రైస్ మిల్లర్ల దగ్గర ఉన్నప్పటికీ, డిఫాల్టర్లతో సమస్య సృష్టించాలని చూసిన ఆ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. వరి వేస్తే ఉరే అని టిఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సన్న రకాలకు 500 రూపాయల బోనస్ ను అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. రైతు భరోసా ఇచ్చేందుకు ప్రయత్నాలను చేస్తున్నామని, గత ప్రభుత్వం బీడుపడిన, ఇల్లు ఉన్న భూములకు రైతుబంధు ఇచ్చిందని, అలాంటి సమస్యలు తలెత్తకుండా ఏ ఈ ఓ లు ఇంటింట తిరిగి సర్వే చేస్తున్నారని ఆయన తెలిపారు. 2 లక్షల రూపాయల రుణమాఫీ చే చేశామని, రెండు లక్షల పైన సైతం రుణమాఫీ చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన అన్నారు. రైతు భరోసా కూడా పక్కగా ఇస్తాం.సబ్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత అసెంబ్లీలో చర్చ అనంతరం అందజేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం పై సోషల్ మీడియాలో ప్రతిపక్షాలు ఇష్టం వచ్చిన రీతిన ప్రచారాలు చేశారని ఆయన అన్నారు. 3,700 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీ కి ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకత పాటిస్తున్నామని, మొదటి సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇల్లు ఇస్తామని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవని అతి త్వరలోనే రేషన్ కార్డులను అందజేస్తామని ఆయన అన్నారు. కులగనన దేశానికి ఆదర్శమని, దేశానికి తెలంగాణ మోడల్ గా నిలవబోతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు కొత్త పథకాలను ప్రవేశపెడతామని అన్నారు. హుజురాబాద్ మార్కెట్ కమిటీ కోసం సుదర్శన్ రెడ్డి ఎనలేని కృషి చేస్తారని, ఆయన విగ్రహాన్ని గాని, మార్కెట్ కమిటీ గాని సుదర్శన్ రెడ్డి పేరు పెట్టాలని ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆలయ అభివృద్ధికి ఇప్పటికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. నిత్య అన్నదాన సత్యాన్ని వేములవాడలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మానేరు భూనువాసతులు అనేక పోరాటాలు చేశారని, వారికి 4096 డబుల్ బెడ్ రూం ఇల్లు అందజేశామని అన్నారు. అవాస్తవాలు ప్రచారం మానుకోవాలని, ప్రతిపక్షంగా మీ సలహాలు ఇవ్వాలని హితవు పలికారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన పదవి వస్తుందని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... 2 లక్షల మాఫీ చేశామని, 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రెండుసార్లు ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తామని హామీలు ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. సన్న రకం వడ్లకు రెండు రోజుల్లోనే బోనస్ వేస్తున్నామని ఆయన అన్నారు.గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులు చేసిందని, అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పంపిణీ చేస్తే నువ్వెలా పంపిణీ చేస్తావని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని, కేటీఆర్, హరీష్ రావు విమర్శలు చేస్తే రాజకీయంగా ఎదిగినట్లేనని ప్రణవ్ ను ఉద్దేశించి అన్నారు. రెండు లక్షల ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచి పేద ప్రజలను ఆదుకుంటున్నామని అన్నారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నామని ఆయన అన్నారు. రైతులకు భరోసా మార్కెట్ కమిటీ కార్యాలయం అని ఆయన అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు రైతుల కోసం చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందని ఆయన అన్నారు. సిఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తే తనను నీవేల పంచుతామంటూ విమర్శలు చేస్తున్నారని, గతంలో ఎలాంటి పదవి లేని గెల్లు శ్రీనివాస్ ఎలా పంచాడని ఆయన ప్రశ్నించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు రాజేశ్వరి, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

### నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):** చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఉప్పరమల్యాలలో నూతనంగా నిర్మించిన పోచమ్మ (శీతలదేవి) ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సహకారం అందజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవించాలని పోచమ్మ తల్లికి పూజలు చేశామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర్ సింగ్, వైస్ చైర్మన్ వేముల భాస్కర్, రుద్ర మల్లేషం, పెంచాల చందు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ,కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వోడ్నల యగ్నేష్, అట్లా శేఖర్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, మేర్జ కొండయ్య, పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి 51,116 రూపాయలు విరాళం



**చొప్పదండి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ అభివృద్ధికి జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు పిట్టల వెంకటేష్– లక్ష్మి దంపతులు రూ.51,116 విరాళంగా సోమవారం అందజేశారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుర్రం హనుమంత రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి సహకరించాలని, ఆలయ ట్రస్ట్ సభ్యులుగా చేరాలనుకుంటే కమిటీని సంప్రదించాలని కోరారు. ట్రస్ట్ కోశాధికారి దండే లింగన్న, కార్యదర్శి దూస రాము, సభ్యులు దూస లక్ష్మి నరసయ్య, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు,అనుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎంపీపీ కార్యాలయంలో సమావేశం

**చొప్పదండి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల గ్రామపంచాయతీ వార్డుల అనుబంధ ఓటర్ల జాబితా నిమిత్తం ఈనెల 26న సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ వేణుగోపాల రావు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2024 గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుబంధ ఓటర్ల తయారీ, నవీకరణ పై జరిగే సమావేశానికి రాజకీయ పార్టీల బాధ్యులు హాజరుకావాలని కోరారు.

## సింగరేణి ఆర్జీవన్ డీజీఎం పర్సనల్ గా కిరణ్ బాబు



**గోదావరిఖని , నవంబర్ 25 (ప్రజాజ్యోతి)** సింగరేణి ఆర్జీవన్ డీజీఎం పర్సనల్ గా కిరణ్ బాబు నియమితులయ్యారు. ఆర్జీ.1 పర్సనల్ మేనేజర్ గా పని చేస్తున్న కిరణ్ బాబు కు యాజమాన్యం శనివారం పదోన్నతి కల్పించింది. సోమవారం ఆర్జీవన్ జిఎం కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టిన కిరణ్ బాబు కు ఆర్జీ 1 పర్సనల్ అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ బాబు మాట్లాడుతూ అర్జీ.1 లో ఉద్యోగుల సంక్షేమం, టర్మినల్ బెన్‌ఫిట్స్ చెల్లింపు, పెన్షన్ సంబధిత సమస్యలు, కార్మికులకు సంబందించిన వివరాలు, సి.ఏం.పి.ఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియమకాలు, క్వార్టర్ అలాట్ మెంట్ ,కోర్ట్ కేసుల వివరాలు, బదిలీలకు సంబందించిన విషయాలు, పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన పలు విషయాల పై ఉద్యోగులకు చెందవలసిన సంక్షేమ సదుపాయాలు కంపెని నిభందనల ప్రకారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పి.వో లు శ్రావణ్ కుమార్, హనుమంతరావు, ఆఫీస్ పివో దేవాచారి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై సారధి కళాకారుల కళాజాత



**చొప్పదండి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రజా పాలన పై కలెక్టర్ పమేలసత్పతి, డిపిఆర్ఓ లక్ష్మన్ కుమార్ పర్యవేక్షణలో సాంస్కృతిక సారధి కళాకారులు సోమవారం పలు ప్రదర్శనలిచ్చారు. సారధి కళాకారుల మురళి బృందం చామనపల్లి, నగునూరు, దుర్షేడ్ గ్రామాలలో ఆరు గ్యారెంటీలపై పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల కార్యదర్శులు, కారో బార్లు, కళాకారులు వాణి, శ్రీకాంత్ చారి, శ్రావణ్, సోనీ, రాధ, సంధ్య ,ఉదయ ,అర్చన తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### మంత్రి శ్రీధర్ బాబుకు వినతి



**మెట్ పల్లి, నవంబర్ 25, ప్రజాజ్యోతి:** పట్టణంలోని ముస్లిం మైనారిటీ కి సంబంధించిన పలు అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కోరారు. హైదరాబాదు లోని మినిస్టర్ క్వార్టర్స్ లో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. మెట్ పల్లి పట్టణంలోని పేద ముస్లిం మైనారిటి షాదిఖానా 2005 కాంగ్రెస్ హయంలో మంజూరు అయినది కానీ ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేదని సగం పని జరిగి అసంపూర్ణంగా ఉన్నదని కాంట్రాక్టర్ కు బిల్లు రాకపోవడంతో నిర్మాణ పనులు జరగడం లేవని ఉర్దూ మీడియం హైస్కూల్ నిర్మాణం మధ్యలో నిలిచి పోయిందని ఉర్దూ మీడియం కు సంబంధించి బిల్లులు పెండింగ్ లో ఉండడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడని. పెండింగ్ బిల్లులను మంజూరు చేసి ముస్లిం మైనార్టీ ప్రజల అభివృద్ధికి సహకరించాలని వినతిపత్రంలో కోరినట్లు పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కూన రాకేష్, గిరి, మహబూబ్, కాంగ్రెస్ పార్టీ కత్తర్ సెల్ అధ్యక్షుడు కారం మారుతి, గోరుమంతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో వనభోజనాలు



**చొప్పదండి ,నవంబర్ 25 (ప్రజా జ్యోతి ):** కార్తీకమాసం సందర్భంగా చొప్పదండి సాయి మహిళా సేవా సమితి సభ్యులు కార్తీకమాసం వన బోజనాల కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. గోదావరి స్నానాల అనంతరం ముక్తీశ్వర స్వామి ని దర్శనం చేసుకొని వన భోజనాలు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మిసాంబయ్య, సాయిబాబా ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, అరుణ , దండె లింగన్న, లావణ్య, దూస రాము, లావణ్య ,దూస లక్ష్మినర్సయ్య, శారద ,కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు ,విజయ ,పిట్టల లచ్చన్న, పద్మావతి, దూస రమేష్, అరుణ, మంద అంజయ్య, విజయలక్ష్మి , తిక్క శివ శంకర్, అనూరాధ, మంచికట్ల విఠల్, చింతల రవి పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కు అభినందనలు




**గోదావరిఖని , నవంబర్ 25 (ప్రజాజ్యోతి )** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ రాహుల్ ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. సోమవారం కళాశాలలో జరిగిన అభినందన సభకు ప్రిన్సిపాల్ డా. జైకిషన్ ఓఝా హాజరై రాహుల్ కు పుష్పగుచ్చం అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాటాడుతూ జలగావ్ లోని నార్త్ మహారాష్ట్ర యూనివర్సిటీలో ఈనెల 12నుంచి నుంచి 21 వరకు నిర్వహించిన వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ ఆర్ డీ సి – 2024 కు సంబంధించి 10 రోజుల కాంప్ లో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ మామిడి రాహుల్ పాల్గొని ప్రశంసా పత్రాన్ని సాదించాడం గొప్ప విషయమన్నారు. అనంతరం శాతవాహన యూనివర్సిటీ ఎన్ ఎన్ ఎస్ కోఆర్డినేటర్ ప్రొ. మనోహర్ మాట్లాడుతూ 10 రోజుల పాటు నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ ప్రీ ఆర్ డీ సి – 2024 కాంప్ లో తెలంగాణా సంసృతిని ప్రతిబింబిస్తూ ప్రదర్శించిన పెద్దపులి, బోనాల పాటలతో సాంస్కృతిక కార్యక్రమాల్లో తన ప్రతిభను కనబరిచాడని చెప్పారు. శాతవాహన యూనివర్సిటీ నుంచి ఇద్దరు వాలంటీర్లు మాత్రమే ఎంపికై తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్స్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కలిసి రాహుల్ కు అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కీర్తిని నలుదిశలా వ్యాపింపజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఏ.సాంబశివరావు, డా.ఎం.నరేష్, డా.డి.కిరణ్మయి, సీనియర్ అధ్యాపకులు డా.సుబ్బారావు, లెఫ్టినెంట్ బి తిరుపతి, పి సవిత, డా.శారద, శ్రీదేవి, డా.శంకరయ్య, పి.ఉషా రాణి, డా.రామకృష్ణ, డా.సురేష్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి ప్రాధాన్యత ఉంటుంది

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, నవంబర్ 25 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ మాజీ సర్పంచ్ వేముల లావణ్య- అంజి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాడెం మల్లారెడ్డి, గంగాధర వేణు, తూము రవి ఎమ్మెల్యే సత్యం సమక్షంలో సోమవారం కాంగ్రెస్ లో చేరారు.కరీంనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మేడిపల్లిసత్యంమాట్లాడుతూకార్యకర్తలసంక్షేమానికికాంగ్రెస్పార్టీకట్టుబడి ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు నిస్తామని అన్నారు. నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటామన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పేర్కొన్నారు. కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్,జాగిరపు శ్రీనివాస రెడ్డి,అట్లా శేఖర్ రెడ్డి,తోట సంధ్య,పడితపల్లి కిషన్,కోల ప్రభాకర్,నాయకులు దాతు అంజి, పెంచాల చందు, పెరుక గవాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు



**సుల్తానాబాద్, నవంబర్ 25 (ప్రజాజ్యోతి ):**

పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సుల్తానాబాద్ మండల గట్టేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. షాట్ పుట్ 12 సంవత్సరాల బాలికల విభాగంలో జి రమ్య ప్రథమ స్థానంలో నిలిచింది. జావలిన్ త్రో 12 సంవత్సరాల విభాగంలో జోయా నవాజ్ ప్రథమ స్థానంలో నిలువగా హఫ్సా ఐమాన్ ద్వితీయ స్థానం నిలిచి గౌసియా తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను పాఠశాల హెచ్ఎం వి అన్నపూర్ణ, పిడి ప్రణయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## స్టిక్కర్ లేనివారు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలి

**చొప్పదండి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి )**

చొప్పదండి పట్టణంలో స్టిక్కర్ వేయక, సర్వే చేయబడని వారు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కమిషనర్ కె. నాగరాజు కోరారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం తదితర వివరాలతో మున్సిపల్ కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఏ ఈ రాజేషం ,జూనియర్ అసిస్టెంట్లు అంజయ్య, సుధాకర్లను సంప్రదించాలని అన్నారు.

# క్రమశిక్షణతో ఉన్నత స్థానాలు అధిరోహించాలి

### మోడల్ స్కూల్ విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం..

### విద్యతోనే ఏదైనా సాధ్యం.. ఏ.సీ.పీ ఎం. రమేష్..

**ముత్తారం, నవంబర్ 25 (ప్రజాజ్యోతి )**



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐ.జి ఆదేశాల మేరకు ముత్తారం ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో దర్యాపూర్ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు గంజాయి, మత్తుపదార్థాల వినియోగం వలన కలుగు నష్టాలపై, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, ముఖ్య అతిథులుగా హాజరైనారు ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్ట్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్నివిధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి కొత్తగా పెళ్లి కార్డ్స్ APK ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారు అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్ ,సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల https://www.cybercrime.gov.in కి గాని టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని ఏసీపీ తెలిపారు. కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం చేడు అలవాటులకు బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవడం జరుగుతుంది. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో జీవించాలి అని తల్లితండ్రుల ఆశలు నెరవేర్చలని, వారికీ, అధ్యాపకులకు, స్కూల్ కు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.

అనంతరం హాస్టల్ లో విద్యార్థులకోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. హాస్టల్ పరిసరాలను రూములను, పరిశీలించారు పాఠశాల ఆవరణను పరిశీలించి, పిచ్చి మొక్కలు విపరీతంగా ఉండటంతో వెంటనే బ్లేడ్ ట్రాక్టర్ ను తెప్పించి హాస్టల్ పరిసరాలను శుభ్రం చేయించరు.

ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు, ముత్తరం ఎస్ఐ నరేష్, కానిస్టేబుల్ రమేష్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## రేపు ఖని లో గోదావరి మహా హారతి

### హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కోకన్వీనర్ క్యాతం

**గోదావరిఖని, నవంబర్ 25, (ప్రజాజ్యోతి )**



గోదావరిఖని సమ్మక్క సారలమ్మ తీర్థ స్థలంలో బుధవారం సాయంత్రం గోదావరి మహా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ తెలిపారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలో గోదావరి హారతుల కార్యక్రమం 2012 లో మొదట సారి బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు నేతృత్వంలో ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో ప్రారంభమయ్యాయని వెల్లడించారు.ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గే వార్ జన్మస్థలమైన నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుండి మొదలుకొని భద్రాచలం పుణ్యక్షేత్రం వరకు 8 జిల్లాలలోని 76 స్థలాలలో హారతి ఉత్సవ సమితి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.ఋగ్వేద కాలం నుండి నదులకు హారతులు ఇచ్చే సాంప్రదాయం కొనసాగుతుందన్నారు.దురదృష్టవశాత్తు వందల సంవత్సరాలు పాశ్చార్యులు మన దేశాన్ని పాలించిన కాలంలో భారతీయ సాంస్కృతిక వైభవాన్ని విచ్చిన్నం చేయడంతో పాటు దేవాలయాల విధ్వంసం జరిగిందని చెప్పారు.నదిహారతుల పూజా పద్ధతి తిరిగి తెలంగాణలో గోదావరి హారతి ఉత్సవ సమితి ప్రారంభించిందని గుర్తు చేశారు.ప్రస్తుత ప్రభుత్వం నెల రోజులు ఈ ఉత్సవాల నిర్వహిస్తుండడం హర్షనీయమన్నారు. కాశీ విశ్వేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు ఒజ్జల వెంకటేశ్వర శర్మ మాట్లాడుతు దక్షిణ గంగ గా పిలువబడే పవిత్ర నది గోదావరి శివుని జాటాజుటాము నుంచి గౌతమమహాముని కోరిక పై ఉద్భవించిందన్నారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతం లోని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి తల్లి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. విలేకరుల ఈ సమావేశంలో హారతి ఉత్సవ సమితి ఆహ్వాన సమితి సభ్యులు ఈసంపల్లి వెంకన్న,గజల్లి వెంకటేశ్వర్లు,తాటిపెల్లి వెంకన్న,కోడూరి రమేష్,పొన్నం ఆంజనేయులు,అంశాల వీరేశం,గుండా మంజుల,ఆవునూరి శైలజ,యాద మమత,రజిత,స్రవంతి,రాధారపు కనుకయ్య పాల్గొన్నారు.

## ఉల్లంపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ

### చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని పిలుపు

**చిగురుమామిడి , నవంబర్ 25 (ప్రజాజ్యోతి )**



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్,సభ్యులచే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యతోపాటు, ఆటలల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే శారీరక,మానసిక పటుత్వం ఎక్కువని నచ్చిన ఆటలల్లో రాణించి మన పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొత్త కైలాసం,కొత్త తిరుపతి, జనవేని అనిల్,సయ్యద్ షరీఫ్,కానవేని శివకుమార్,కోల జీవన్,జెరిపోతుల ప్రవీణ్,చీమూర్తి మల్లయ్య,రావుల రవీందర్,పత్తెం తిరుపతి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చీమూర్తి విజయలక్ష్మి, పాఠశాల మాజీ చైర్ పర్సన్ సుదగోని,అనిత,ఇరుపాఠశాలల ప్రాధానోపాధ్యాయులు సాదిఖ్ మసరత్ అలి,శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు కాళిదాసు, రాచెల్ ఎలియాస్, కరుణాకర్, రాజు, మరియు బండి రాజ్ కుమార్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బల్మూరికి మక్కా ఖర్జూర ప్రసాదం అందజేత

**జమ్మికుంట, నవంబర్25,ప్రజాజ్యోతి:**



ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని హైదరాబాద్ లోని తన నివాసంలో జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యం.డి.సలీం కలిసి ముస్లింలకు పవిత్రమైన మక్కా నుండి తీసుకొని వచ్చిన జం జం వాటర్ తో పాటు ఖర్జూర ప్రసాదం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు...ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ మక్కా అల్లా దేవుని ఆశీస్సులతో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని కోరుకున్నట్లు తెలిపారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసుబోజుల వెంకన్న, సలీం పాషా, ఎగ్గని శ్రీనివాస్, రాష్ట్ర ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, కరీంనగర్ జిల్లా ఎన్ఎస్ యుఐ ఉపాధ్యక్షు ఇమ్రాన్, మహేందర్ ఉన్నారు .

# ఎన్ఆర్. జి .ఎస్ నిధుల ద్వారా అంగన్వాడి కేంద్రాలకు బిల్డింగులు మంజూర్

### అంగన్వాడి కేంద్రాలకు బిల్డింగులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

**ముత్తారం, నవంబర్,25 (ప్రజా జ్యోతి)**



మండలంలో అంగన్వాడి కేంద్రాలకు బిల్డింగ్ లు లేక ఇబ్బంది పడుతున్న కేంద్రాలను గుర్తించి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్రాలకు భవనాలను మంజూరు చేసినట్లు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, తెలిపారు. ముత్తారం మండలంలోని హరిపురం, లక్కారం గ్రామాలకు మంజూరైనట్లు వారు తెలిపారు. ప్రతి అంగన్వాడికేంద్రానికి 12లక్షలరూపాయలను ఎన్ఆర్ఈజీఎస్, ఫైనాన్స్, ఇతరనిధులనుండి మంజూరు చేసినట్లు తెలిపారు, మండలంలో మంజూరైన గ్రామాల అంగన్వాడి కేంద్రాలకు భవనాలు మంజూరు చేసిన సందర్భంగా, గ్రామాలలోనీ ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**చొప్పదండి ,నవంబర్ 25 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి పట్టణానికి చెందిన ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి పట్టణ కేంద్రంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి-సాంబయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ద్వారా చొప్పదండి మున్సిపాలిటీకి 10 లక్షల విలువైన వైకుంఠ రథం ను అందజేశారు. కార్యక్రమానికి హాజరైన మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి పట్టణానికి చెందిన ఇప్పనపల్లి చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలు అభినందనీయమని రూ. పది లక్షల విలువైన వైకుంఠ రథమును మున్సిపల్ కు అందజేయడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ- భూమారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్ కొట్టే అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ,నాయకులు పురం రాజేశం, మావురం రాములు, దండె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో వైద్య శిబిరం

**జమ్మికుంట, నవంబర్25,ప్రజాజ్యోతి:**




జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కస్తూరిభా గాంధి బాలికల గురుకుల విద్యాలయంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 39 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. స్వల్ప జ్వర మున్న ముగ్గురికి ఆర్ డి టి కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ సంధ్యారాణి మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, రక్తహీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించి తెలిపారు..చేతుల పరిశుభ్రత గురించి, హ్యాండ్వాష్ టెక్నిక్యూస్, బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక హార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు మరియు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్తహీనత రాకుండా ఉంటుంది అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ అరుణ, విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం సరళ, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉత్తర నక్షత్ర పూజ



**సుల్తానాబాద్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి )**

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నీరుకుల్ల రోడ్ లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర పూజ కార్యక్రమంలో భాగంగా.. అర్చకులు సుంపటం కార్తీక్, రవీందర్, దత్తాత్రేయ, కార్తీక్ ఆచార్యుల సారధ్యంలో ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, లక్ష్మీ గణపతి హోమము అనంతరం అయ్యప్ప స్వామి నామస్మరణ, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామివారికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూపం దీపం, మహా నైవేద్యం, మహా హారతి, మంత్ర పుష్పం, ఆశీర్వచనము అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు, అయ్యప్ప మాలధారులకు దేవాలయ కమిటీ సభ్యులు నల్లవెల్లి సతీష్ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ.. భవ్యమైన మందిరంలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర పూజ యొక్క విశిష్టతను తెలుపుతూ దేవాలయంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కరుణాకటాక్ష కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని ప్రార్థించారు. అలాగే భక్తులు, దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత గౌరవాధ్యక్షులు శనిగరపు శంకరయ్య మిట్టపల్లి మురళీధర్ గురుస్వామితో పాటు అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీవన్ లో ఎక్స్ ప్లోజివ్ డిటోనేటర్స్ సంస్థలతో సమీక్ష



**గోదావరిఖని, నవంబర్ 25, (ప్రజాజ్యోతి )**

సింగరేణి ఆర్జీ 1 జియం కార్యాలయం లో ఉపరితల, భూగర్భ గనులలో ఎక్స్ప్లోజివ్ మ్యాన్ ప్రాక్షర్ డిటోనేటర్స్ సరఫరా చేస్తున్న వివిధ కంపెనీలు ప్రిమియర్, సోలార్, ఐఆర్.పి.సి.డెల్ టెక్స్, స్ట్రానేక్స్, ఐ.డియల్ విష్ణు తదితర కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రామగుండం రీజియన్ క్వాలిటీ జిఎం బైద్య హాజరై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్స్ప్లోజివ్ మ్యాన్ ప్రాక్షర్ డిటోనేటర్స్ ప్రస్తుతం వివిధ కంపెనీల ద్వారా ఎక్స్ ప్లోజివ్ మ్యాన్ ప్రాక్షర్ డిటోనేటర్స్ ఉపరితల భూగర్భ గనులలో సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. లా అండ్ ఆర్డర్ దృష్ట్యా వీటిని నిషేధించినట్లు, వీటి స్థానంలో ఎలక్ట్రానిక్స్ డిటోనేటర్స్ గా ఏర్పాటుకు పూర్తి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉపరితల గనులలో ఇటీవలే ప్రవేశ పెట్టిన్నట్లు తెలిపారు. భూగర్భ గనులలో మార్చి తర్వాత డిజియంస్ అనుమతి రాగానే ప్రవేశ పెట్టనున్నట్లు చెప్పారు.

# జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కోలేటి రమేష్ కుటుంబాన్ని పరామర్శ..

### కోలేటి శంకరయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**ముత్తారం నవంబర్ 25 (ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని కోలేటి శంకరయ్య ఇటీవల మరణించగా వారి దశదినకర్మలో పాల్గొని ఫోటో కి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, బొల్లినేని బుచ్చం రావు, అజీమ్ ఖాన్, తూటి రఫీ, గాదం శ్రీనివాస్, తాటిపాముల శంకర్, అమ్ము వెంకటస్వామి, అనుము రామస్వామి, గుడి కొండల్ రెడ్డి, గుజ్జ లింగారావు, కోల విజయ్, బాలసాని రాజ్ కుమార్, చల్ల సది, గుడి రాములు, తీగల సత్యనారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు చిగురుమామిడిలో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశం

★ హాజరుకానున్న జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ కుమార్



**చిగురుమామిడి నవంబర్ 25(ప్రజా జ్యోతి )**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఈనెల 26న మంగళవారం ఉదయం 10గంటలకు జరిగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) మండల సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కాత మల్లయ్య కోరారు. సోమవారం మల్లయ్య చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మండలస్థాయి సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ కుమార్,ఎంపిఎస్పి జిల్లా అధ్యక్షులు తునికి వసంతలు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు మల్లయ్య పేర్కొన్నారు.జరగబోయే సమావేశంలో మండల,గ్రామ కమిటీలను ఎన్నుకొనున్నట్లు మల్లయ్య వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లెల్ల రమేష్,నాయకులు జిల్లెల్ల నాంపెల్లి,జిల్లెల సదయ్య,ఎనగందుల రాజు, కోరేపు ఆంజనేయులు,బెజ్జంకి కిష్టయ్య,బెజ్జంకి సంపత్,కాత తిరుపతి,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయదారికీ 284 రోజుల జైలు శిక్ష



**రామగిరి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి ):**

బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించిన గుడుంబా విక్రయదారికీ 284 రోజుల జైలు శిక్ష విధించినట్లు మంథని ఎక్సైజ్ సీఐ ఏ.రాకేష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రామగిరి మండలం కల్వచర్లకు చెందిన బాలసాని సత్తెమ్మ అనే మహిళ గుడుంబా విక్రయించినందుకు గతంలో రామగిరి తహసీల్దార్ ఎదుట హాజరు పరచి బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఇటీవల సత్తెమ్మ బైండోవర్ అంక్షలను ఉల్లంఘించి మరల గుడుంబా అమ్మకాలు జరపడంతో కేసు నమోదు చేసి రామగిరి తహసీల్దార్ ఎదుట హాజరు పరచిన క్రమంలో విధించిన లక్ష రూపాయల జరిమానా కట్టనందున, రామగిరి తహసీల్దార్ 284రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైన గుడుంబా విక్రయించిన, రవాణ చేసిన, తయారు చేసినా లక్ష రూపాయల జరిమానా లేదా ఏడాది జైలు శిక్ష విధించబడుతుందని సీఐ ఏ.రాకేష్‌కుమార్ హెచ్చరించారు.

## గుర్రం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొన్నం

**హుజురాబాద్, నవంబర్ 25, ప్రజా జ్యోతి:**

సీనియర్ టిడిపి నాయకులు స్వర్గీయ గుర్రం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను సోమవారం బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర్లు తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పరామర్శించిన వారిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ తదితరులు ఉన్నారు.



# ఖని లో భగవద్గీత కంఠస్థ పోటీలు

**గోదావరిఖని, నవంబర్ 25(ప్రజాజ్యోతి )**



గీతా జయంతి పురస్కరించుకొని గోదావరిఖని కోదండ రామాలయంలో గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో సోమవారం భగవద్గీత కంఠస్థ శ్లోకాల పోటీలు నిర్వహించారు.ఈ ప్రాంతంలోని 10 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హాజరై చిన్నారులను ఉద్దేశించి మాట్లాడారు.చిన్నతనం నుండే విద్యా,బుద్ధులు నేర్పుతూ వారి దృష్టిని చెడు వైపుగా మరలనీయకుండా భక్తిమార్గం వైపుగా తీసుకువెళ్లడం మంచి ఆలోచన అన్నారు.భగవద్గీతలోని శ్లోకాలను పెద్దవారు చదవడం చాలా ఇబ్బందిగా ఉంటుందని అలాంటిది చిన్నారులు చక్కగా భగవద్గీత శ్లోకాలను చదువుతుంటే నమ్మశక్యంగా లేదన్నారు.ప్రధాన వక్త జంపన సోమరాజు మాట్లాడుతూ భగవద్గీత చదవడం మూలంగా మనిషి జీవనవిధానాన్ని తెలియజేస్తుందని,గీతలో వేదాలు,పురాణాలు,ఇతిహాసాలు,ఉపనిశక్తులు అన్ని నిక్షిప్తమై ఉన్నాయన్నారు.ప్రతి ఒక్క హిందువు భగవద్గీతను తప్పని సరిగా చదవాలని సూచించారు. న్యాయ నిర్ణేత లుగా విహెచ్పినాయకులు వేపూరి రాములు గౌడ్,కాససత్యనారాయణ,బుర్ర శంకరయ్య,చెరుకు లక్ష్మయ్య లు వ్యవహరించి విజేతలను ప్రకటించారు.ఈ పోటీలో శిశు స్థాయిలో వాసవ్య విద్యాలయం 1వ తరగతి విద్యార్థినీ సంస్కృతి,ప్రాథమికస్థాయిలో శ్రీరామ విద్యానికేతన్ 4వ తరగతి విద్యార్థినీ శ్రీమయి,మాధ్యమిక స్థాయిలో కృష్ణవేణి హైస్కూల్ 6వ తరగతి విద్యార్థినీ బి.అక్షర,ఉన్నత స్థాయిలో శ్రీరామ విద్యానికేతన్ 10వ తరగతి విద్యార్థినీ సహస్ర ప్రథమ బహుమతి సాధించింది. సిఐ వారికి బహుమతులు ప్రధానం చేసీ అభినందించారు.

## నిరుపేద యువతి వివాహానికి చేయూత




**ముస్తాబాద్ నవంబర్ 25(ప్రజాజ్యోతి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని చీకోడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన కాంపెల్లి అనిత కీర్తిశేషులు రాజు రెండవ కూతురు శ్వేత వివాహం ఈనెల 28వ తేదీన ఉన్నందున చీకోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు కరెడ్ల మమత మరియు వారి భర్త ముస్తాబాద్ మండల ప్రజాజ్యోతి పాత్రికేయులు కరెడ్ల రాజా కిరణ్ రెడ్డి కలిసి ఆ నిరుపేద యువతి వివాహానికి 50 కిలోల బియ్యము మరియు చీర పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కరెడ్ల మమతా రాజ్ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ నిరుపేద యువతి వివాహానికి ఇంకెవరైనా దాతలు ముందుకు వచ్చి సహకరించాలని తెలిపారు.ఆ నిరుపేద యువతి కుటుంబ సభ్యులు ఆ పుణ్య దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి పాత్రికేయులు కరెడ్ల రాజా కిరణ్ రెడ్డి,బాధ నరేష్,ఊరడి రాజు యాదవ్ మరియు వధువు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

### –ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల,నవంబర్ 25, (ప్రజాజ్యోతి ):**

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ,దేశంలోనే మొట్టమొదటిసారి ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.సోమవారం రోజున మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో 73మందికి కళ్యాణ లక్ష్మి ,180మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని,రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితమని,తన చివరి శ్వాస వరకు మీ కుటుంబ సభ్యుడిగా చొప్పదండి నియోజకవర్గానికి సేవచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్,ఎంపీడీవో స్వరూప, ఫ్యాక్స్ ఛైర్మెన్ రాజనర్సింగరావు,ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి,మాజీ ఎంపీపీ స్వర్ణలత,నాయకులు నారాయణ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,మల్లేశం,గోల్కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డికి ఘన సన్మానం

### ★ యువత రాజకీయాలోకి రావాలన్నా తిరుపతిరెడ్డి

**చిగురుమామిడి నవంబర్ 25 (ప్రజా జ్యోతి ):**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిని చిగురుమామిడి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రెడ్డి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసేన ప్రతి కార్యకర్తకు నాయకునికి తగిన గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని తెలిపారు.దశబ్దాల కాలంగా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేసిన తిరుపతి రెడ్డిని గుర్తించి పార్టీ అధిష్టానం మంత్రి పొన్నం ప్రభాకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చెయలని రైతన్నల సంక్షేమము కోసం నిరంతరం కృషి చేయాలని రెడ్డి యాదగిరి వెల్లడించారు.కంది తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.యువత రాజకీయాల్లోకి రావాలని యువతకు తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతల మైపాల్ రెడ్డి,వరుకొలు సంతోష్‌కుమార్, యువజన హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి,మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బోయిని వేణుగోపాల్,మండల నాయకులు జిల్లాల రమేష్,గొట్టే రఘుబాబు,వడియాల సంతోష్ రెడ్డి,కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడియాల సుధాకర్ రెడ్డి,గ్రామ యూత్ నాయకులు శ్రీనివాస్,బోయిని సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న ప్రాణదాత 'కటుకం గణేష్'



కోరుట్ల ,నవంబర్ 25, ప్రజాజ్యోతి

డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ 93,వ జయంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ 149,వ జయంతి సందర్భంగా అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హైదారాబాద్.రవీంద్ర భారతిలో ఆదివారం కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక, సంఘ సేవకుడు, రక్తదాన సంధాన కర్త, ప్రాణదాత కటుకం గణేష్ డాఎపిజె అబ్దుల్ కలాం లెజెండరీ 2024 అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డుల ప్రధానోత్సవ సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ సరోజనమ్మతో పాటు సినీ నటుడు నరేన్ తేజ్, పలువురు ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాలలో రక్తదానంపై కటుకం గణేష్ యువతలో విస్తృత అవగాహన కల్పించి, వేలాది మంది రక్తదాతలను స్వచ్ఛంధ రక్తదాతలుగా తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంధరక్తదాతలచేరక్తదానసంధానకర్తగా నిర్వహించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వారు పేర్కొన్నారు. ఇదివరకే పలు రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన గణేష్ కు అబ్దుల్ కలాం లెజెండరీ అవార్డు అందించడం తమ సంస్థకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. గణేష్ ఆధ్వర్యంలో మరిన్ని సమాజహిత కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆయనకు తమ లాంటి స్వచ్ఛంధ సంస్థలు వెన్నుదన్నుగా ఉంటాయని వారు తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత కటుకం గణేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తింపుగా అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు డా..ఎ.పి.జె అబ్దుల్ కలాం లెజెండరీ–2024 అవార్డు కు ఎంపిక చేసి, అవార్డును ప్రధానం చేయడం సంతృప్తిని అందించిందని, రక్తదానంపై తాను మరిన్ని విస్తృత కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికనురూపొందించుకున్నానని, తనకు సహకరిస్తున్న స్వచ్ఛంధ రక్తదాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు

# గల్ఫ్ బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## –ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కొడిమ్యాల,నవంబర్25, (ప్రజాజ్యోతి ):

ఉపాధి కోసం ఎడారి బాట పట్టి దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గల్ఫ్ బాధితులకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసానిచ్చారు.మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన కంకణాల శ్రీకాంత్,డబ్బు తిమ్మాయపల్లె గ్రామానికి చెందిన ఆధారవేణి రవి ఇరువురు వివిధ కారణాలతో కొద్ది రోజుల క్రితం గల్ఫ్ లో మృతి చెందగా సోమవారం రోజున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ గల్ఫ్ బాధిత కుటుంబాలను అన్నిరకాలుగా ప్రభుత్వ ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, ఫ్యాక్స్ చైర్మన్ రాజా నర్సింగరావు,ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి నాయకులు నారాయణ గౌడ్, ముత్యం శంకర్ కమలాకర్ రెడ్డి గోల్కొండ రాజు,బర్ల లింగయ్య,గాజుల శంకర్,అజయ్ గౌడ్,అంతడుపుల జలందర్,చిర్ర చింటూ తదితరులు పాల్గొన్నారు.

# పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ






కోరుట్ల నవంబర్ 25 ప్రజాజ్యోతి

వృద్ధుల సంక్షేమ సంఘం కోరుట్ల అధ్వర్యంలో సోమవారం సుమారు 20 మంది పేద వృద్ధులను సన్మానించి, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, ఐఎఫ్టీయూ నాయకులు చింతభూమేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కవి, రచయిత, దళిత సంఘాల నాయకులు రాస భూమయ్య మాట్లడుతూ వృద్ధులు ధైర్యంగా, ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. కుటుంబంలో ఏదైనా సమస్యలు తలెత్తితే వృద్ధుల సంఘాన్ని ఆశ్రయించి, వృద్ధుల సంరక్షణ చట్టాలను వినియోగించుకోవాలని కోరారు. వ్యవస్థాపకులు చెన్న విశ్వనాథం మాట్లడుతూ వృద్ధులకు ధైర్యాన్ని చెప్పి సంతోషంగా ఉండాలని కోరారు. సంఘం మన కోసమే ఉన్నదని,సంఘ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శికారి గాంగధర్,మహ్మద్ సత్తార్,రాడం అశోక్,నుగూరి సుశీల,దర్శనాల ఆనందం,కొండబత్తిని శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగల బీభత్సం

## – వివరాలు సేకరిస్తున్న కోరుట్ల సీఐ సురేష్ బాబు

కోరుట్ల నవంబర్ 25 ప్రజాజ్యోతి

కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్డులోని ఒక ఇంటిలో దొంగతనం . వివరాల్లోకి వెళ్ళితే ఆ ఇంటి యజమాని గత నాలుగు రోజుల క్రితం ఇంటికి తాళాలు వేసుకోని హైదారాబాద్ వెళ్ళగా సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఇంటి చుట్టపక్కల వారు చూడగా ఇంటి దర్వాజా గొలుసులు కోసి కనబడటం తో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా కోరుట్ల సీఐ సురేష్‌బాబు,ఎస్సై శ్రీకాంత్ లు స్పందించి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు.



# నిరుపేద విద్యార్థులకు వీహెచ్ఆర్ ఫౌండేషన్ చేయూత

## రూ. 15వేల ఆర్థిక సాయం



గోదావరిఖని, నవంబర్ 25(ప్రజాజ్యోతి )

నిరుపేద విద్యార్థులకు విఐఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది.రామగుండం నియోజకవర్గ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా,తమ జీవితాన్ని కష్టంగా వెళ్లదీస్తున్న ధర్మారవు శివాని, శిల్పాని, గ్రామస్తుల సహకారంతో దాతల సహకారంతో నర్సింగ్ విద్యను పూర్తి చేశారు. వరంగల్ ప్రైవేట్ ఆస్పత్రిలో ఉద్యోగానికి ఎంపికయ్యారు.ఈ క్రమంలో వారి శిక్షణను పూర్తి చేసుకొని ఉద్యోగంలో చేరడానికి 3 నెలల సమయం పడుతుంది.3నెలల కాలం,ప్రైవేటు వసతి గృహంలో ఉంటూ తమ శిక్షణ కాలాన్ని పూర్తి చేయాల్సి ఉంటుందని దానికి అయ్యే ఖర్చు పెట్టుకునే పరిస్థితుల్లో తాములేమని,కొంత ఆర్థిక సాయంని అందిస్తే శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగంలో చేరతామని,శివాని,శిల్పాని విజ్ఞప్తి చేశారు. ఈ విజయంపై స్థానికుడు నిమ్మరాజుల రవి వీహెచ్చర్ ఫౌండేషన్ ను సంప్రదించారు.ఫౌండేషన్ ఫౌండర్ వాళ్ల హరీష్‌రెడ్డి వెంటనే స్పందించి శివాని,శిల్పాని లకు హాస్టల్ ఫీజ్ కు అవసరమైన రూ.15వేలను అందించాలని ఫౌండేషన్ సభ్యులను సూచించారు.సోమవారం హరీష్ రెడ్డి తల్లిదండ్రులు,వ్యాల్ల అనసూర్యరాంరెడ్డి ఆ మొత్తాన్ని విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ,ఫౌండేషన్ సభ్యులు,స్థానికులు కాసర్ల మల్లేష్,గంగారపు వెంకటేష్, కాసర్ల రవి పాల్గొన్నారు.

# యోగా ఇన్స్ట్రక్టర్ గా 'కస్తూరి శ్రీలేఖ' నియామకం





కోరుట్ల నవంబర్ 25 ప్రజాజ్యోతి

కోరుట్ల పట్టణానికి చెందిన కస్తూరి శ్రీలేఖ యోగా ఇన్స్ట్రక్టర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయుష్ విభాగం అధికారులు వినీత, రహ్మద్ ఆలీ, శ్రీనివాస్ లు కస్తూరి శ్రీలేఖకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కస్తూరి శ్రీలేఖ మాట్లడుతూ ఐలాపుర్ ఆయుష్ ఆరోగ్య కేంద్రంలో యోగశిక్షణా తరగతులు నిర్వహస్తున్నట్లు తెలిపారు. ఐలాపుర్ పరిసర ప్రాంత ప్రజలు ఉచిత యోగశిక్షణా తరగతులను సద్వినియోగా చేసుకోవాలని కోరారు. యోగా నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారు ఐలాపూర్ ఆయుష్ విభాగం ఆరోగ్యకేంద్రంలో సంప్రదించాలని కోరారు. యోగా ఇన్స్ట్రక్టర్ గా నియమించిన ఆయుష్ విభాగం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.